# విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

ఆంధ్రజ్యోతి



పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

రేపల్లె : బాలల దినోత్సవం సందర్భంగా ఆదివారం మెడికల్‌అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు రామకృష్ణ, నారాయణ, చైతన్య, భాష్యం, ఎస్ఎస్ఎం, మున్సిపల్ హైస్కూల్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో విజేతలైన వారికి నవంబర్ 14వ తేదీన ఎంసీఏ హాలులో బాలల దినోత్సవ వేడుకల్లో బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందని, ఎంసీఏ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వి.ప్రకాశరావు తెలిపారు. చిత్రలేఖనం పోటీలను కె.రత్నాకర్ బాబు, బ్రహ్మం పర్యవేక్షించారు. కార్యక్రమానికి బెంగళూరుకు చెందిన నార్ల మౌనిక సహాయ సహకారాలు అందించారు.

11-11-2013



చిత్రలేఖనం పోటీలో పాల్గొన్న విద్యార్థులు

ఈనాడు

# ఎంసీఏలో చిత్రలేఖనం పోటీలు

**రేపల్లె, న్యూస్‌టుడే:** ఈనెల 14న నిర్వహించే బాలల దినోత్సవం పురస్కరించుకుని రేపల్లె ఎంసీఏలో ఆదివారం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. రామకృష్ణ పబ్లిక్ స్కూల్, చైతన్య, భాష్యం, పురపాలక ఉన్నత పాఠశాల, ఎస్ఎస్ఎం పాఠశాలల విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. నార్ల మౌనిక, జె.బ్రహ్మం సహకరించారు. విజేతలకు ఈనెల 14న నిర్వహించే బాలల దినోత్సవంలో బహుమతులు అందచేస్తామని ఎంసీఏ ఉపాధ్యక్షులు డాక్టర్ వేజళ్ల ప్రకాశరావు తెలిపారు. కార్యక్రమంలో ఎంసీఏ ప్రతినిధులు కె.రత్నాకరబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.